ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే కుట్ర

- మాజీ మంత్రులు, నాయకులు
- ఇందిరాపార్కు వద్ద లంబాడీల ఆత్మగౌరవ సభ

నవతెలంగాణ - ముషీరాబాద్

రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రులు, పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం 'లంబాడీల ఆత్మగౌరవ సభ' జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని కుట్ర చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా, పార్లమెంట్ ప్రక్రియలో భాగంగా లంబాడీలను ఏరియా రిమూవల్ రిస్ట్రిక్షన్ ఆక్ట్ 108/1976 ద్వారా జాబితాలో చేర్చినట్టు చెప్పారు. స్వాతంత్ర్యం రాకముందే లంబాడీ బంజారా ప్రజలను గిరిజన తెగలుగా గుర్తించారని తెలిపారు. నిజాం కాలంలోనే చేసిన జనగణనలో లంబాడీలను గిరిజనులుగా గుర్తించిన వాస్తవాలని తెలుసుకోవాలని, చరిత్ర తెలియకుండా కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని ఇలాంటివి మానుకోవాలని హెచ్చరించారు. మాజీ మంత్రి రెడ్యానాయక్ మాట్లాడుతూ.. కలిసి జీవిస్తున్న లంబాడీ తెగ.. మిగతా తెగలకు మధ్య చిచ్చు పెట్టాలని కొందరు చూస్తున్నారన్నారు. కొంతమంది కార్పొరేట్ శక్తులు, వాళ్ల వెనుక ఉన్న రాజకీయ నాయకుల కుట్రలను మిగతా తెగలు అర్థం చేసుకోవాలని, వాటిని తిప్పి కొట్టాలని కోరారు.

ఈ సభలో పలు తీర్మానాలను చేశారు. రాబోయే రోజుల్లో లంబాడీ ప్రజలను చైతన్యం చేయడానికి రాష్ట్రంలోని ప్రతి తండాకూ బస్సు యాత్ర చేయబోతున్నట్టు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడి ప్రజాప్రతినిధులకు చోటు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర వహించి లంబాడి, ఇతర తెగలకు మధ్యన జరుగుతున్న గొడవను పరిష్కరించాలని, వెంటనే ఇరుపక్షాలను కూర్చోబెట్టి మాట్లాడాలని తీర్మానించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడి ప్రాణాలను అర్పించిన జాటోత్ టానునాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై పెట్టాలని కోరారు. రాబోయే రోజుల్లో లంబాడీ గిరిజన హక్కుల కోసం హైదరాబాద్ కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్‌సింగ్, మాజీ ఎంపీలు ప్రొఫెసర్ సీతారాం నాయక్, కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, తెగ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, సభ సమన్వయకర్తలు కరాటే రాజు నాయక్, నెహ్రూ నాయక్, సంపత్ నాయక్, శరత్ నాయక్, రవీందర్ నాయక్, సుబ్బు నాయక్, నాము నాయక్, అశోక్ నాయక్, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 232 దరఖాస్తులు

లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం ప్రజావాణి కార్యక్రమంలో శుక్రవారం 232 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గహ సంబంధిత దరఖాస్తులు 88, పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి శాఖకు సంబంధించి 101, రెవెన్యూ శాఖకు చెందిన 37 దరఖాస్తులు వచ్చాయి. పురపాలన,పట్టణాభివృద్ధికి సంబంధించిన 16 దరఖాస్తులు వచ్చాయి. కాగా ప్రవాసి ప్రజావాణిలో మూడు దరఖాస్తులు ఇచ్చారు. ఇతర శాఖలకు సంబంధించి 75 దరఖా స్తులు వచ్చాయని ప్రజావాణి అధికారులు తెలి పారు. గతంలో తాము సమస్యలు చెప్పే అవకాశం ఉండేది కాదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యల్ని పరిష్కరించడం ఆనందంగా ఉందని ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదు దారులు అన్నారు. సమస్య పరిష్కారం కోసం నేరుగా అధికారులకు ఫోన్ చేయడంతో సత్వర పరిష్కారం అవుతున్నాయని చెప్పారు. శుక్రవారం ప్రజావాణిలో ముఖ్యమంత్రి సహయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి చెక్‌లు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న చర్యలతో ఏండ్లుగా పరిష్కారం నోచుకోని ఎన్నో సమస్యలు ఒక కొలిక్కి వస్తున్నాయని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. దొరల రాజ్యంలో దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారనీ, సీఎం ఒక్కొక్క సమస్యను చక్క దిద్దేందుకు ఎంతో కషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం ఇది అని ప్రజా వాణి కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి జి.చిన్నారెడ్డి నోడల్ అధికారిగా దివ్య దేవరాజన్ , ఐఏఎస్ విశేష మైన సేవలు అందిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి

మంత్రి శ్రీధర్‌బాబుకు డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పది వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం కోరింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి డి శ్రీధర్‌బాబును ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. 20 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని వివరించారు. ఆరు వేల ఉపాధ్యాయ ఖాళీలున్నా యంటూ ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ప్రకటించారని తెలిపారు. గత నెలలో నాలుగు వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చాయని పేర్కొన్నారు. దీంతో పది వేల ఉపా ధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలని కోరారు.

పండుగలొస్తే దండుకోవడమేనా?

- ఆర్టీసీ చార్జీల పెంపుపై హరీశ్‌రావు ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పండుగలొస్తే దండుకోవడమేనా? అంటూ ఆర్టీసీ చార్జీల పెంపుపై మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పండుగల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నదని విమర్శించారు. బతుకమ్మ, దసరా పండుగల సమయంలో సొంతూర్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక చార్జీలు పెనుభారంగా మారి ప్రజలకు పండుగ సంబురం లేకుండా చేస్తున్నాయని తెలిపారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డుల తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుందని పేర్కొన్నారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.

గీతకార్మికులకిచ్చిన హామీలు నెరవేర్చండి

మంత్రి జూపల్లికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్యగౌడ్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో గీతకార్మికులకు ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి సర్కారు నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఇదే అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. మద్యం దుకాణాల రిజర్వేషన్ పెంచి గీత సొసైటీలకే కేటాయించాలని కోరారు. కల్లు గీత కార్మికుల రాష్ట్ర సొసైటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గీతకార్మికుల ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ, ప్రస్తుతం ఇస్తున్న దాన్ని రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. తాటి సాగును ఉద్యాన శాఖ పరిధిలోకి తీసుకొచ్చి జాతీయ సబ్సిడీలు కల్పించాలని విన్నవించారు. ఐసీఏఆర్ ఆమోదించిన పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసి తాటి హైబ్రిడ్ రకాలపై పరిశోధన చేపట్టాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆయుధాలు వదిలేయడం వ్యక్తిగత అభిప్రాయం

పార్టీ నిర్ణయం కాదు : సీపీఐ(మావోయిస్టు) రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అభయ్ పేరుతో తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన చేసిన కేంద్ర కమిటీ సభ్యులు సోనూది వ్యక్తిగత అభిప్రాయమే తప్ప అది తమ పార్టీ నిర్ణయం కాదని సీపీఐ (మావోయిస్టు) రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. అభయ్ అలియాస్ సోనూ ప్రకటన నేపథ్యంలో శుక్రవారం మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ స్పష్టతనిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం పార్టీలో ఎదుర్కొంటున్న సమస్యపై పార్టీలో పైస్థాయి నుంచి క్రింది స్థాయి వరకు అందరూ తీవ్రంగా ఆలోచిస్తున్నారని జగన్ తెలిపారు. అనవసరంగా నష్టపోవాలని ఎవరు అనుకోవడం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా దమనకాండ పెరిగిందనీ, ఒక భయంకరమైన దమనకాండలో ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయని అర్థం చేసుకోవాలని కోరారు. ఇప్పటికిప్పుడే సమస్యకు పరిష్కారం దొరక్కపోవచ్చునీ, 2024లో పొలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్‌ను అమలు జరపటమే తక్షణ కర్తవ్యమని పేర్కొన్నారు. బహిరంగ ప్రకటనలు ఉద్యమానికి నష్టాన్ని కలిగిస్తాయే తప్ప ప్రయోజనం కలిగించవని తెలిపారు. సోనూ ప్రకటనతో గందరగోళానికి గురి కావద్దని కోరారు. ఫాసిస్టు బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగుల వివరాలు సేకరించాలి : బీసీ కమిషన్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు సేకరించాలని ఆయా శాఖల అధికారులకు రాష్ట్ర బీసీ కమిషన్ సూచించింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మెన్ జి నిరంజన్ అధ్యక్షతన కమిషన్ సమావేశమై పలు అంశాలపై చర్చించింది. ఉద్యోగుల వివరాలు ఇంకా సమర్పించని ప్రభుత్వ కార్యదర్శులతో త్వరలోనే సమావేశమై సమీక్షించాలని నిర్ణయించింది. ప్రభుత్వంలోని అన్ని విభాగ అధిపతుల కార్యాలయాల్లో బీసీ సెల్‌ల ఏర్పాటుకు సిఫారసు చేయాలని ఆదేశించింది.కమిషన్ కార్యాలయంలో గ్రంథాలయాన్ని నెల రోజుల్లో ప్రారంభించాలని తీర్మానించింది. తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం విద్యుత్ సంస్థలలో రిజర్వేషన్ల అమలు, ఇతర సమస్యలపై సమర్పించిన వినతి పత్రాన్ని పలు అంశాలపై పరిశీలించింది. ఈ ఫిర్యాదులపై ప్రాథమిక నివేదికను ఆ సంస్థ నుండి కోరాలనీ, ఆ తర్వాత విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి, విచారణ జరపాలని కమిషన్ నిర్ణయించింది. సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, కమిషన్ మెంబర్ సెక్రెటరీ బాల మాయ దేవి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ప్రజాప్రశ్న ఈ-పేపర్‌లో ప్రచురితమైన తప్పుడు ఆరోపణలపై వివరణ

ప్రజాప్రశ్న ఈ-పేపర్‌లో 18 సెప్టెంబర్ 2025న (8వ పేజీ) ప్రచురితమైన, విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ లిమిటెడ్‌పై చేసిన తప్పుడు, తప్పుదారి పట్టించే మరియు మా కీర్తిప్రతిష్ఠలకు భంగం కలిగించే ఆరోపణలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజల ప్రయోజనం దృష్ట్యా ఈ వివరణ అందిస్తున్నాము.

"చెక్ బౌన్సులు"పై ఆరోపణలు – విజయ డయాగ్నోస్టిక్‌లో జరిగే ప్రతి డయాగ్నోస్టిక్ పరీక్ష సరైన రిఫరల్ మరియు వైద్యులచే నిర్దేశించిన విధంగా మాత్రమే జరుగుతుంది. అన్ని పరీక్షలు అర్హత కలిగిన రేడియాలజిస్టులు, పాథాలజిస్టులు మరియు సర్టిఫైడ్ టెక్నాలజిస్టుల పర్యవేక్షణలో, వైద్య నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడతాయి. అక్రమ పరీక్షలు చేస్తున్నారన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారం.

"ధరలు మరియు దోపిడీ ఆరోపణలు" – విజయ డయాగ్నోస్టిక్‌లో ధరలు జాతీయ వైద్య ప్రమాణాలు, పరిశ్రమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్ణయించబడ్డాయి. అన్ని సెంటర్లలో ధరల పట్టికలు స్పష్టంగా ప్రదర్శించబడ్డాయి. "అధికంగా వసూలు చేస్తున్నారు" అన్న ఆరోపణ అసత్యం.

"కార్పొరేట్ హాస్పిటల్" పోలిక అసంబద్ధము – విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ కేవలం డయాగ్నోస్టిక్ సేవలందించే సంస్థ మాత్రమే. మేము ఆసుపత్రిలా ఇన్‌పేషెంట్ లేదా చికిత్సా సేవలు అందించడం జరగదు. అవసరమైన లైసెన్సులు, నిబంధనలకు లోబడి మాత్రమే పని చేస్తాము.

"నియంత్రణ సంస్థల పర్యవేక్షణ" – ప్రతి విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ NABL, NABH అక్రిడేషన్లు పొందినదే. సంబంధిత అధికారుల నిరంతర పర్యవేక్షణలో నడుస్తోంది. "అధికారులకు లంచం ఇస్తున్నారు లేదా వారు చూసీ చూడనట్టే పోతున్నారు" అన్న ఆరోపణలు పూర్తిగా అసత్యము మరియు విజయను అపకీర్తికి గురి చేయాలన్న దురుద్దేశపూర్వకమైనవి.

దిల్‌సుఖ్‌నగర్ సెంటర్‌పై ఆరోపణలు – ఈ ఆరోపణలు పూర్తిగా కల్పితం. అక్కడ కూడా అన్ని పరీక్షలు కఠిన నిబంధనలతో, అర్హత కలిగిన నిపుణుల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. "అనర్హుల చేత పరీక్షలు చేయిస్తున్నారు" అన్న ఆరోపణ తప్పుడు మరియు అంగీకారయోగ్యం కానిది.

మా నిబద్ధత – విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ ఎల్లప్పుడూ నిష్పక్షపాతంగా, ప్రొఫెషనల్‌గా, రోగికే మొదటి ప్రాధాన్యత అనే ధోరణితో సేవలందిస్తోంది. దేశవ్యాప్తంగా 150కి పైగా సెంటర్లతో, కోట్లాది రోగుల విశ్వాసాన్ని గెలుచుకుని, భారతదేశంలోనే అగ్రగామి డయాగ్నోస్టిక్ నెట్‌వర్క్‌గా నిలిచింది.

ఈ వ్యాసం మా ప్రతిష్టను దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా ప్రచురించబడినదని మేము భావిస్తున్నాము. ఇలాంటి తప్పుడు ఆరోపణలు ప్రచురించిన వారిపై తగిన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకునే హక్కు విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు కలదని తెలియజేస్తున్నాము.

మరిన్ని వివరాల కోసం సంప్రదించండి:
లీగల్ డిపార్ట్‌మెంట్,
విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ లిమిటెడ్
ఫోన్: +91 8121033942
ఇమెయిల్: cs@vijayadiagnostic.in

A.P. JANATA CO-OPERATIVE URBAN BANK LTD.
T.A.No. 1472/1999, # 43-44, Basement, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003. Ph: 040-27892866, 27892377 & 27890117, Website: www.apjanatabank.com

BALANCE SHEET AS ON 31-03-2025

Particulars	Schedule No.	As on 31-03-2025 ₹	As on 31-03-2024 ₹
CAPITAL & LIABILITIES			
Paid up Share Capital	A	2,26,44,800.00	2,19,72,600.00
Demand Deposits	B	2,09,91,528.33	3,79,45,278.97
Term Deposits	C	34,55,70,110.00	30,18,26,216.00
Other Liabilities	D	13,63,114.49	16,49,293.61
Reserves & Provisions	E	1,87,20,947.76	1,70,97,963.87
Total Capital & Liabilities		40,92,90,500.58	38,04,91,352.45
Net Profit / Profit after Tax		36,77,275.71	39,17,858.50
	Total	41,29,67,776.29	38,44,09,210.95
ASSETS			
Cash on Hand		56,98,815.00	65,12,634.00
Cash at ATM / CRM		11,65,100.00	8,19,000.00
Balances with other Banks	F	4,76,94,822.18	8,24,63,889.00
Investments	G	9,67,19,850.00	6,61,21,700.00
Loans and Advances	H	25,81,61,252.47	22,44,74,605.34
Fixed Assets	I	3,22,307.74	3,64,614.74
Other Assets	J	32,05,628.90	36,52,767.87
	Total	41,29,67,776.29	38,44,09,210.95
Contingent Liabilities			
i).DEAF Accounts with RBI		1,01,545.88	1,01,545.88
Significant Accounting Policies and Notes to Accounts	R		

Schedules referred to above form an integral part of the Balance Sheet

PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR 2024 - 2025

Particulars	Schedule No.	For the Year 2024 - 2025 ₹	For the Year 2023 - 2024 ₹
I INCOME			
Interest on Loans & Advances	K	3,67,83,506.00	3,28,41,784.00
Interest on Investments	L	63,82,370.20	61,75,202.64
Commission & Exchange	M	8,115.50	6,714.00
Other Income	N	18,07,789.59	17,38,176.82
Standard Assets Provision Written Back		0.00	56,221.00
	Total	4,49,81,781.29	4,08,18,098.46
II EXPENDITURE			
Interest on Deposits	O	3,00,82,068.00	2,58,71,527.00
Staff Salaries & Allowances	P	41,80,403.00	35,86,051.00
Operating Expenditure	Q	52,52,428.58	52,61,126.96
Depreciation on Fixed Assets		42,307.00	3,33,871.00
Standard Assets Provision		84,216.00	0.00
Total Expenditure		3,96,41,422.58	3,50,52,575.96
III Operating Profit (I - II)		53,40,358.71	57,65,522.50
Less : -			
Provision for Income Tax		16,69,496.00	18,47,664.00
Deferred Tax		(6,413.00)	0.00
Profit after Tax		36,77,275.71	39,17,858.50
	Total	4,49,81,781.29	4,08,18,098.46
Significant Accounting Policies and Notes to Accounts	R		

Schedules referred to above form an integral part of the Profit and Loss Account

Sd/- Pradeep Kumar Rout Chairman	Sd/- Sanjay Kumar Sabat Vice - Chairman	Sd/- D.V.S.S. Murthy Director
Sd/- G.Haridhar Chief Executive Officer	For RAMESH ATHASNIYA & CO. Chartered Accountants Firm Regn No.007480S	Sd/- Ravidutt Trivedi Partner M.No.205252
Date : 21-06-2025	Place : Secunderabad	

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్** అనునది **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో** అమల్గమేట్ చేయబడినది, తరువాత తేదీ.13-11-2022 నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్** పేరును **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** మార్చబడినది) యొక్క అధీకృత అధికారి, ఇండియన్ కంపెనీస్ చట్టం,1956 కింద కార్పొరేట్ బాడీగా మరియు కంపెనీగా రిజిస్టర్ చేయబడినది, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నది, దీని రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు దాని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న వివరాలతో రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయుచున్నారు. క్రింద టేబుల్‌లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా చెప్పబడిన డిమాండ్ నోటీసులలో తెలపబడినది. రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత యాక్ట్‌లోని రూల్ 8తో చదవదగిన ప్రకారం అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **18 సెప్టెంబర్, 2025**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి
1) **మహ్మద్ అబ్దుల్ కరీమ్** తండ్రి ఎండీ అబ్దుల్ నబీ, వయస్సు సుమారు: 71 సం॥లు, నివాసం: ఇంటి నెం: 20-4-209/1/64, ఖిల్వత్ × రోడ్, శాలిబండ, హైదరాబాద్-500065,. 2) **ఎండి, అబ్దుల్ అక్బర్** తండ్రి ఎండి, అబ్దుల్ నబీ, నివాసం: ఇ.నెం.8-14-27/17, మీర్‌ఆలం ట్యాంక్ రోడ్, రాజేంద్రరావు నగర్, రంగారెడ్డి జిల్లా-500030.	రూ.1,06,14,867/- (రూపాయలు ఒక కోటి ఆరు లక్షల పద్నాలుగు వేల, ఎనిమిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తికి సంబంధించిన వివరణ: NRTFSB408E00026 - (ఆస్తి హోల్డర్ పేరు : మొహమ్మద్ అబ్దుల్ కరీం తండ్రి అబ్దుల్ నబీ, మోర్ట్గేజ్ తేదీ 28.06.2008 ఆధారంగా రంగారెడ్డి వద్ద సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క ఫైల్‌లో డాక్యుమెంట్ నెం.4383/2008గా నమోదు చేయబడింది)
ఆస్తి దారు పేరు: మొహమ్మద్ అబ్దుల్ కరీం తండ్రి ఎండి అబ్దుల్ నబీ: పెద్దషాపూర్ గ్రామం శంషాబాద్ మండలం, రంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా, రంగారెడ్డి జిల్లా పరిధిలోని సర్వే నెం.221, 225, మరియు 240/ఎ లోని 1550 చ.గ.లు లేదా 1295.8 చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలం కలిగినమొత్తం భాగం. **సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ప్లాట్, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: మెసర్స్ సప్తగిరి ఎస్టేట్స్‌లోని భూమి, పడమర: శంషాబాద్-షాపురి ఎస్టేట్స్ హై వే, ప్రస్తుత లొకేషన్: తూర్పు: హైదరాబాద్ నుండి బెంగళూరు హై వే (ఎన్.హెచ్.డి), పడమర: మెసర్స్ సప్తగిరి ఎస్టేట్‌లోని భూమి

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, **ఎస్ఎఫ్ఎల్** యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత **ఎస్ఎఫ్ఎల్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

తేది: 18-09-2025, ప్రదేశం: పెద్దషాపూర్ | సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: లెవెల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051; ఫోన్: 022 4241 0400, 0224060 3100; వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: నెం.32-214/1, ప్లాట్ నెం.9, రెండవ అంతస్తు, షాపూర్ నగర్, హైదరాబాద్-500055

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 8(6) ప్రకారం రుణగ్రహీతకు విక్రయం గురించిన ప్రకటన (30 రోజుల ప్రకటన)

క్ర. సం.	రుణగ్రహీతలు/హామీదారుల వివరాలు:
1	**నాగేశ్వరరావు అడబాల** తండ్రి సత్యనారాయణ, వయస్సు సుమారు 46 సం॥లు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. శ్రీ సౌజన్య మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, షాపూర్, నివాసం: ఫ్లాట్ నెం.207, ఎస్ఆర్ నాయక్ నగర్, మోడీ బిల్డర్స్, అపురూప కాలనీ, జీడిమెట్ల, హైదరాబాద్-500055. **ఇక్కడ కుడా:** నాగేశ్వరరావు అడబాల తండ్రి సత్యనారాయణ, వయస్సు సుమారు 46 సం॥లు, నివాసం: సర్వే నెం.74-4, అప్పనరామునిలంక, సఖినేటిపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533251
2	**అడబాల సుజాత** భర్త నాగేశ్వరరావు, వయస్సు సుమారు 39 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం.207, ఎస్ఆర్ నాయక్ నగర్, మోడీ బిల్డర్స్, అపురూప కాలనీ, జీడిమెట్ల, హైదరాబాద్-500054.
3	**అడబాల లక్ష్మి నర్సమ్మ** తండ్రి సత్యనారాయణ, వయస్సు సుమారు 64 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం.207, ఎస్ఆర్ నాయక్ నగర్, మోడీ బిల్డర్స్, అపురూప కాలనీ, జీడిమెట్ల, హైదరాబాద్-500054.
4	**పాటి వెంకటేశ్వరరావు** తండ్రి సత్యనారాయణ, వయస్సు సుమారు 42 సం॥లు, వృత్తి: ఆర్ఎంపి డాక్టర్, నివాసం: ఫ్లాట్ నెం. 212, డి-బ్లాక్, మోడీ బిల్డర్స్, అపురూప కాలనీ, జీడిమెట్ల, హైదరాబాద్-500055.

విషయం: సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్‌ఫైనాన్షియల్ అసెట్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బకాయి మొత్తాలను రాబట్టుటకు ఖాతా BLNGRTF1803270002 లోని **అడబాల లక్ష్మి నర్సమ్మ (రుణగ్రహీత)**కు చెందిన ఆస్తి అమ్మకం.
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బాలానగర్-బ్రాంచ్ వారు సెక్యూర్డ్ క్రెడిటార్ వారు సెక్యూరిటైజేషన్ మరియురీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బకాయివున్న మొత్తం **రూ. 42,17,404/- (రూపాయలు నలభై రెండు లక్షల పదిహేడు వేల నాలుగు వందల నాలుగు మాత్రమే)** నిర్ణీత కాలపరిమితిలోపు తిరిగిచెల్లించాలని కోరుతూ **17.05.2023** తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కాగా, నిర్ణీత గడువులోపు బకాయిలను తిరిగిచెల్లించడంలో తమరు విఫలమైన కారణంగా అధీకృత అధికారి వారు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు దీనితో పాటుగా చదవదగిన రూల్-8 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని నిబంధనల ప్రకారం స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **06.07.2023** తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్న తర్వాత కూడా, తమరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయివున్న మొత్తాన్ని తిరిగిచెల్లించలేదు. దీని ప్రకారం,ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు ముట్టిన 30 రోజుల తర్వాత దిగువ పేర్కొన్న ఆస్తిని బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా విక్రయించడం అత్యవసరమైనది. ఆస్తియొక్క రిజర్వ్ ధరతో పాటుగా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇతర వివరాలను సర్వీస్ ప్రొవైడర్ వివరాలను, ఇ-వేలం నిర్వహకుల వివరాలు, మీకు విడిగా తెలియజేయడం జరుగుతుంది.
కావున, **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తమరు బకాయివున్న మొత్తాన్ని తదనంతరం వడ్డీ, ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో కలుపుకొని **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి విక్రయ ప్రకటన తేదీ కంటేముందుగా తిరిగి చెల్లించినట్లయితే, ఆస్తియొక్క విక్రయానికి సంబంధించి తదుపరి చర్యలుతీసుకోబడవని తెలియజేయనైనది. అదే విధంగా, సదరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని తిరిగి విడిపించుకునేందుకు చేపట్టాల్సిన చర్యలను తెలుసుకోవచ్చును.
ఆస్తి షెడ్యూల్: (ఆస్తి హోల్డర్ పేరు అడబాల లక్ష్మీ నర్సమ్మ, మోర్ట్గేజ్ డీడ్ తేదీ.27.03.2018 (మలికిపురం)లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క ఫైల్‌లో డాక్యుమెంట్ నెం.1114/2018గా నమోదు చేయబడింది)
అప్పనరామునిలంక, సఖినేటిపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఎక 0.20 సెంట్లు, 968.00 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.74.4 లోని భూమి మొత్తం భాగం మరియు **ఈ క్రింది విధంగా సరిహద్దులు కలవు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అడబాల కృష్ణమూర్తి, తూర్పు: అడబాల అధినారాయణ, పడమర: అడబాల వెంకటేశ్వరరావు.
గమనిక: ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **"శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"** వారు **"శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"**తో గౌరవ ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి యొక్క ఆదేశాల మేరకు అమాల్గమేట్ చేయబడింది. దీని తదనంతరం **"శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరును **"శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరుగా తేది:30-11-2022 నుంచి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 తేదీన మార్చబడిందని తెలియజేయనైనది.

తేది: 05-09-2025, ప్రదేశం: బాలానగర్, హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మన్‌హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.
రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందారు, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/భౌతిక స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పివిఆర్ ట్రేడింగ్ కం. విశ్వేశ్వరరావు పి & పల్లికొండ సునీత్/ ప్రొప్రైటర్ విశ్వేశ్వరరావు పి చేత ప్రాతినిధ్యం వహించునది, ఇ.నెం.68/4, ఫేజ్ 4, అంకూర్ హాస్పిటల్ ఎదురుగా, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, సికింద్రాబాద్-500072 / 249105001942.	(రుణపత్రంలో వివరించిన విధంగా/ఆస్తిపత్రంలో కవరైనది:- ఫ్లాట్ నెం.103 యొక్క తూర్పు ముఖం మొత్తం 1207 చ.అ.లు, కీరవాణి బ్లాక్ యొక్క 2వ అంతస్తులో, చంద్రికా విలాసినీ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ , ప్లాట్ నెం.7, ఆర్ సర్వే నెం.602/11 యొక్క, పాలచర్ల గ్రామం, దివాన్ చెరువు పంచాయతీ, రాజనాగారం మండలం, తూర్పుగోదావరి జిల్లా, సరిహద్దులు:- (ఏరియా విస్తీర్ణం:1207 చ.అ.లు., సరిహద్దులు:-ఉత్తరం: 40 అ.ల లేఅవుట్ రోడ్,దక్షిణం: ప్లాట్ నెం.849పి లేఅవుట్ 166 చ.గజాల యొక్క, తూర్పు: ప్లాట్ నెం.6 లేఅవుట్ 127.6 చ.గజాల యొక్క, పడమర: ప్లాట్ నెం.8 లేఅవుట్ 27.6 చ.గజాల యొక్క, /భౌతిక స్వాధీనతా తేది:15 సెప్టెంబర్, 2025.	జూలై 06, 2024 Rs. 10,93,533/-	తూర్పు గోదావరి & సికింద్రాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(ల)కు మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: సెప్టెంబర్ 20, 2025, ప్రదేశం: సికింద్రాబాద్ | నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

OMKARA ASSETS RECONSTRUCTION PVT LTD.

ఓంకార అస్సెట్స్ రికన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్
CIN: U67100TZ2014PTC020363
కార్పొరేట్ కార్యాలయం: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్‌సి కెల్కార్ మార్గ్, ఆర్‌జి గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028.
Email:karthi.govindasamy@omkaraarc.com
అధీకృత అధికారి మొబైల్ నెంబర్:+91-93446 84194/98840 62068 / 99623 33307

(అనుబంధం-4ఎ)
(9(1)తో పాటు చదవదగిన రూల్ 8(6)లో ప్రొవిజో చూడండి)
స్థిరాస్తి యొక్క విక్రయాన్ని ఇ-వేలం ద్వారా నిర్వహించేందుకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సర్ఫేసి యాక్ట్") మరియు దీనితో పాటుగా చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని నిబంధన 8(6)ప్రకారం మరియు దీనితో పాటుగా చదవదగిన రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం ద్వారా విక్రయ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిర ఆస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖాపెట్టబడినవి/ఛార్జ్‌చేయబడినవి, సదరు స్థిరాస్తులను **ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్ (ఓఏఆర్‌పీఎల్) యొక్క అధీకృత అధికారి తమ స్వాధీనంలోకి** తీసుకున్నారు. సదరు స్థిరాస్తులను ఇ-వేలం నిర్వహించి విక్రయించనున్నారు.ఇంకనూ, ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్ (ఓఏఆర్‌పీఎల్) (ఓంకార పిఎస్ 06/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీ రూపంలో మరియు సామర్థ్యంలో కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నారు) దిగువ పేర్కొన్న అకౌంట్స్ యొక్క మొత్తం బకాయిలను ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (ఐబీఎల్) వారి నుంచి (అసైనర్ బ్యాంక్) అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది:25-06-2021 ప్రకారం పొంది ఉన్నారు మరియు దీనితో పాటుగా అసైనర్ బ్యాంక్ నుంచి సెక్యూరిటీని పొంది ఉన్నారు. దీనికి అనుగుణంగా, ఓఏఆర్‌పీఎల్ వారు అసైనర్ బ్యాంక్ యొక్క రూపంలో బకాయిలను రికవరీ చేసేందుకు మరియు సెక్యూరిటీని ఎన్‌ఫోర్స్ చేసేందుకు అనుమతించబడ్డారు. ఓఏఆర్‌పీఎల్ యొక్క అధీకృత అధికారి వారు దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. ఓఏఆర్‌పీఎల్ యొక్క అధీకృత అధికారి వారు బకాయిలను తిరిగి రాబట్టుకునే ఉద్దేశంతో దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించనున్నారు. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(2)తో పాటుగా చదవదగిన సెక్షన్ (4) ప్రకారం సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నదో అదే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే విధంగా" మరియు "రికోర్స్ ప్రాతిపదిక లేకుండా" ఓఏఆర్‌పీఎల్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని దిగువ చూపబడిన బకాయిని రాబట్టుకునేందుకు సంబంధిత రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/లు నుంచి రాబట్టుకునేందుకు ఇ-వేలం నిర్వహించి విక్రయించనున్నారు. రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారుడు/లు, సెక్యూరిటీలు, యజమాని, బకాయి ఉన్న మొత్తం, డిమాండ్ నోటీసు తేదీ సెక్షన్ 13(2) ప్రకారం మరియు స్వాధీనతా తేదీ, రిజర్వ్ ధర, బిడ్ పెంపు మొత్తం, ధరావత్తు (ఇఎండి), తనిఖీ తేదీ మరియు సమయం తదితర వివరాలు దిగువ పొందుపర్చబడ్డాయి.

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు	జెవిఆర్ మూర్తి సీ ఫుడ్స్ (రుణగ్రహీత) శ్రీ జెవిఆర్ మూర్తి (సహ-రుణగ్రహీత) మరియు శ్రీమతి వి.కళ్యాణి (సహ-రుణగ్రహీత)

సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు:
శ్రీ జె.వెంకట రమణ మూర్తి యొక్క ఆస్తి, తండ్రి: శ్రీ ఎస్ జై కుమార్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1336/2012, తేది:19-03-2012, ఎస్ఆర్ఓ నారపలి, ఆస్తికి సంబంధించి భవనంతో కూడిన స్థలం మరియు మొదటి అంతస్తు యొక్క విస్తీర్ణం 2100చ.అ ప్లాట్ నెం.6 భాగం, సర్వే నెం.29/ఎ, విస్తీర్ణం 207చ.గ. లేదా 173.05చ.మీ. పర్వతాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం పర్వతాపూర్ గ్రామం, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.6 భాగం, దక్షిణం: ప్లాట్ నెం.7, తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.1 భాగం.

ఆస్తి యొక్క యజమాని:		శ్రీ జె .వెంకట రమణ మూర్తి	
13(2) నోటీసు ప్రకారం	భౌతిక స్వాధీనత తేదీ	బకాయి ఉన్న మొత్తం 17-09-2025 నాటికి	
22.11.2021	10.07.2024	రూ.1,22,60,774.03 (రూపాయలు ఒక కోటి ఇరవై రెండు లక్షల అరవై వేల ఏడు వందల డెబ్బై నాలుగు మరియు మూడు పైసలు మాత్రమే)	
రిజర్వ్ ధర	రిజర్వ్ ధరలో 10శాతం	బిడ్ పెంపు మొత్తం	ఆస్తి యొక్క తనిఖీ తేదీ & సమయం
రూ.1,06,00,000 (రూపాయలు ఒక కోటి ఆరు లక్షలు మాత్రమే)	రూ.10,60,000/- (రూపాయలు పది లక్షల అరవై వేలు మాత్రమే)	రూ.60,000/-(రూపాయలు అరవై వేలు మాత్రమే)	అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతి మేరకు, పైన పేర్కొన్న శీర్షికలో పేర్కొన్న మొబైల్ నెంబర్లు
అకౌంట్ వివరాలు	అకౌంట్ నెంబర్:344905001084, లబ్దిదారుడి పేరు: ఓంకార పిఎస్ 06/2021-22 బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్, బ్రాంచ్: బాంద్రా (ఈస్ట్) ముంబయి, IFSC Code: ICIC0003449		
ఇ-వేలం తేదీ& సమయం:	29,అక్టోబర్, 2025 ఉ.గం.11-00 నుంచి మ.గం.12-00 వరకు		
బిడ్ లేఖ సమర్పణ కోసం చివరి తేదీ& సమయం/కెవైసి దాక్యుమెంట్/ఇఎండి యొక్క రుజువు:	27,అక్టోబర్, 2025, సా.గం.4-00		

వేలం యొక్క షరతులు మరియు నిబంధనలు: విక్రయానికి సంబంధించిన వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క (ఓఏఆర్‌పీఎల్) వెబ్‌సైట్ వద్ద అనగా http://omkaraarc.com/auction.php లింక్ వద్ద సందర్శించగలరు లేదా సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com వద్ద సందర్శించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లని రూల్ 8(6) & 9(1) ప్రకారం చట్టబద్ధంగా జారీ చేసిన విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లని రూల్ 8(6) & 9(1) ప్రకారం మరియు సెక్యూరిటైజేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనలకు అనుగుణంగా రుణగ్రహీత(లు) పైన పేర్కొన్న అకౌంట్ నెంబర్‌కు సంబంధించి తప్పకుండా జారీ చేయాల్సిన ముప్పై రోజుల (30) ప్రకటనగా ఈ నోటీసు జారీ చేయబడింది. ఈక్రమంలో వారందరికీ సూచించడమేమనగా, పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో బహిరంగ వేలం ద్వారా ఆస్తులను విక్రయించనున్నారు, కాబట్టి వారికి సూచించడమేమనగా పైన పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించాలని కోరడమైనది వారంతా భవిష్య వడ్డీతో పాటుగా కలుపుకొని 18-09-2025 నుంచి మొత్తం వ్యయాలు, ఛార్జీలను కలుపుకొని విక్రయం తేదీ కంటే ముందుగా బకాయిలను తిరిగి చెల్లించి ఆస్తులను తిరిగి విడిపించుకోవాలని కోరడమైనది. ఒకవేళ బకాయిలను తిరిగి చెల్లించకపోయినట్లయితే, అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క నిర్ణయాధికారం మేరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) ప్రకారం నిర్దేశించబడిన నిబంధనలకు అనుగుణంగా విక్రయించబడునని తెలియజేయనైనది.

తేది: 20-09-2025
ప్రదేశం: చెన్నై

కార్తి గోవింద స్వామి,
అధీకృత అధికారి,
మొబైల్ నెంబర్: 9344684194
ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్, (ఓంకార పిఎస్ 06/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీ సామర్థ్యంలో వ్యవహరిస్తున్నవారు)